



## బ్రదర్ సంతోష్ ఐండ్లకు

# బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు

## అవార్డు అందజేసిన జిల్లా జడ్జి టి.శ్రీనివాసరావు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

చింతకాని మండలం రామకృష్ణాపురం సెయింట్ థెరిసా ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ ఐండ్లకు ఖమ్మం జిల్లాజడ్జి డాక్టర్ టి శ్రీనివాస్‌రావు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అందజేశారు. బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న సంతోష్ ఐండ్లను సెయింట్ థెరిసా కరస్పాండెంట్ బ్రదర్ స్టీఫెన్, మాంట్ ఫోర్ట్ ప్రిన్సిపాల్ బ్రదర్ బర్తిలోమియో, సెయింట్ థెరిస్సా ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మంలోని మమత హాస్పిటల్ రోడ్డు ఎస్బిఐటి కాలేజ్ లో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపి యాడ్స్ (అసోసియేటెడ్ విత్ తెఫ్) సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి బహుమతులు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లాజడ్జి డాక్టర్ టి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. వీరితోపాటు ఎస్.బి.ఐ.టి కళాశాల చైర్మన్ ఆర్‌జెసి కృష్ణ, రైల్వే ఖమ్మం సీఐ అంతోటి వెంకటేశ్వర్లు ఉన్నారు. సుమారుగా 40 మంది విద్యార్థులకు స్టేట్ లెవెల్, డిస్ట్రిక్ లెవెల్ అవార్డ్స్ ను బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ పిల్లలు చిన్ననాటి నుండి మంచి అలవాటు అలవర్చుకోవాలని, కష్టపడి చదివి దేశానికి మరియు చదువుకున్న పాఠశాలకు, కళాశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. సమాజంలో మంచి చెడులను గ్రహించి వాటికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ప్రపంచ మేధావులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పిల్లలోనటువంటి ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం అనేది మంచి కార్యక్రమమని ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టినందుకు ఇండియన్ బిలియన్స్ ఒలంపియాడ్స్ సమస్తను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాన ఉత్సవం 2022-23 విద్యా సంవత్సరం గాను తెలంగాణలోని వివిధ స్కూల్లో ఒలంపియాడ్స్ ఎగ్జామినేషన్ కండక్ట్ చేయడం జరిగిందని, తెలంగాణ వ్యాప్తంగా 500కి పైగా స్కూళ్లకు గాను ఒలంపియాడ్ ఎగ్జామ్స్ కండక్ట్ చేయగా 40 మంది విద్యార్థులు విద్యార్థులు స్టేట్ లెవెల్ డిస్ట్రిక్ లెవెల్ అవార్డ్స్ కు ఎంపిక చేసారని తెలిపారు. దాదాపుగా తెలంగాణలో చాలా స్కూల్స్ పాల్గొని తమ ప్రతిభను చాటి జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయిలో టాపర్స్ గా నిలిచారని రాబోయే సంవత్సరంలో కూడా ఈ యొక్క ఒలంపియాడ్స్ ఉంటాయని వీటిని ఈ అవకాశాన్ని రాబోయే సంవత్సరాల్లో కూడా ఉపయోగించుకొని తమ ప్రతిభను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బందికి కావ్య, రూప తదితరులు పాల్గొన్నారు. స్టేట్ మాథ్స్ ఒలింపియాడ్ లో విజేతలుగా నిలిచినా విద్యార్థులు మరియు పాఠశాలలు జి. మాన్వి సర్వజ్ఞ స్కూల్, ఎం.అద్విత కారుణ్య స్కూల్, డి వరుణ్ కొత్తగూడెం మోడల్ స్కూల్, కొత్తగూడెం, బికల్యాణ్ కుమార్ ఎంవీఆర్ స్కూల్ నల్గొండ, గణేష్ ప్రాణిని స్కూల్ మహబూబాబాద్, సైన్స్ ఒలింపియాడ్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు మరియు పాఠశాలలు ఆర్ విజయ చంద్రు లిటిల్ ఇండియన్స్ స్కూల్, టూప్రేం ప్రవీణ్ కుమార్ నారాయణ హైస్కూల్, ఎస్‌జేయశో కీర్తన్‌రెడ్డి మాంటీఫోర్ట్ స్కూల్, ఎస్‌డీవాజీద్ న్యూ మిలీనియయం సూర్యాపేట, ఎల్‌సాకేత్ గీతాంజలి స్కూల్ సత్తుపల్లి, ఎన్. అశ్విత కేరళ స్కూల్, ఎస్‌కే మదీహా సెయింట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వెంకటాపురం, స్టేట్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు మరియు పాఠశాలలు కే ఇందు సెయింట్ జోసెఫ్ ఇంగ్లీషు స్కూల్, కుడిసియ ఇమ్రాన బ్లోసమ్ 'స్ స్కూల్, ఎం సాహితి ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ నేలకొండపల్లి, డి దైవ జై ప్రకాష్ జ్యోతి నిలయం స్కూల్ సత్తుపల్లి, కె రమ్య సెయింట్ మేరీ'స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ దంతలపల్లి, నేషనల్ జనరల్ కనౌలెడ్జి ఒలింపియాడ్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు పాఠశాలలు. జి.జస్విత రెసోనాన్సు వీడీఓస్ కాలనీ, సీహెచ్ విజయ్ లోకేష్ ఎస్ ఆర్ డిజి ఖమ్మం, ఎం భువన్ చంద్ర గౌతమ్ స్కూల్ నేలకొండపల్లి, వి వివేక్ గౌడ్ రవీంద్ర భారతి స్కూల్ అమ్మపాలెం వెనకటగిరి ఖమ్మం, ఎం పరివర్తన్ హైదరాబాద్ కాకతీయ స్కూల్, సూర్యాపేట, స్టేట్ సైబర్ ఒలింపియాడ్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు మరియు పాఠశాలలు ఎన్ భార్గవి సెంచరీ స్కూల్, కల్లూరు, రామకృష్ణాపురం సెయింట్ థెరిసా ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ ఐండ్లకు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అందజేశారు. ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థి జి. కౌశిక్ ప్రతిభ చూపారు.